మొదటి అమ్మకం ।

ఓ రాష్ట్ర రాజధాని నగరం. ఓ ఖరీదైన కాలనీ. అందులో మరీ ఖరీదైన భవంతి. అందులో పాలరాయి పరచిన గది. ఆ గదిలో ఖరీదైన టీపాయ్. దాని మీద ఖరీదైన మద్యం సీసాలు, కట్ గ్లాసుతో చేసిన గ్లాసులు........

బైట వాతావరణం చల్లగా ఉంది గది కూడ చల్లగా ఉంది. ఆ చల్లదనం పాలరాయి వల్ల కావచ్చు ధనం వల్ల కావచ్చు. గదిలో లైట్లు పాల మీగడ లాంటి, వెన్నెంల్లాటి తెల్లని వెలుగుని కక్కుతున్నాయి.

ఆ గదిలో ఓ పెద్ద మనిషి అటు, ఇటు పచార్లు చేస్తున్నాడు. ఆయన అసహ్యంగా ఉన్నాడు. ఆయనకి ఉక్కగా ఉంది. దాహంగా ఉంది. ఆత్రంగా ఉంది. గదిబైట వాతావరణం కాని, గది లోపలి చల్లదనం గాని ఆయన్ని చల్లబర్చలేక పోతున్నాయి నాల్గేళ్లు ఒకే క్లాసు చదివిన కుర్రాడు పరీక్షకి కూర్చున్నట్టుగా ఆయనకి భయంగా కూడా ఉంది ఆయన కిటికీ దగ్గర నుంచుని గాజు తలుపు ద్వారా బైటికి చూశాడు. తన ఇంటి మెయిన్ గేటు దగ్గర కారు లైటు వెలుగు కనిపించింది ఆయనకి ముచ్చెటమలు పోశాయి.

కారు దూసుకొచ్చి అతని ఇంటి ము దాగింది. కారు ఆగే సమయానికి ఆయన ఆఖరి మెట్టు దగ్గర నిలబడి ఉన్నాడు. డ్రైవరు కారు దిగి వెనకాల డోర్ తెరిచాడు వెనకాల సీట్లోంచి ముగ్గురు దిగారు. ముందు సీట్లోంచి ఒకతను దిగాడు. దిగిన నల్గురిలోను ముగ్గురు అతని మనుషులు. నాల్గో

తెలుగు అమ్మ నాటిక / శ్రీభద్రకావ్ పమ్మి



అతన్ని తీసుకురావడానికి వెళ్ళారు. అతన్ని తీసుకొచ్చినందుకు ఆయనకి ఆనందగా ఉన్నా. వ్యవహారం ఏమవు తుందోనని ఆత్రంగా కూడా ఉంది. 'అతిధిని' ఆయన సాదరంగా ఆహ్వానించాడు. మొత్తం అయిదుగురు కలిసి పాలరాతి గదిలోకి వెళ్ళారు సోఫాల్లో కూర్చున్నారు ఆయన బెల్ నొక్కాడు. పని కుర్రాడొచ్చాడు. సీసాల్లో మందు గ్లాసుల్లో పోశాడు. తిను బండారాలు పళ్ళాలో అమర్చాడు. ఏష్ ట్రేలు, సిగరెట్ పెట్టెలు....వాటివాటి స్థానాల్లో అమర్చి బైటకి వెళ్ళిపోయాడు.

ఆ గది విదేశీ మద్యం వాసనతో, మైసూర్ గంధం వాసనతో, ఖద్దరు బట్టల వాసనతో నిండిపోయుంది. గది నిండా పరచుకున్న వెలుగు ఎంత తెల్లగా ఉందో, వాళ్ళ మనసుల్లోని ఆలోచన అంత నల్లగా ఉంది.

ఇంటాయన అందరికీ గాసులందించాడు తను ఒకటి తీసుకున్నాడు. 'ఆయన' విజయం కోసం ఛీర్స్ కొట్టారు నాల్గురౌండ్లు పూర్తయ్యేదాక పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. అప్పటికి వాళ్లు ఫార్మ్ లోకి వచ్చారు. తాగిన మద్యం వల్ల వాళ్ళలో భయంపోయింది.



భయం పోయింది. మొహమాటం పోయింది. సిగ్గు, లజ్జ అన్నీ పోయాయి. అతి కొద్దిగా మిగిలున్న అంతరాత్మలు ఎక్కడికో పారి పోయాయి.

వాళ్ళు ధైర్యంగా ఉన్నారు. సిబ్బితిగా ఉన్నారు. చదరంగం నుంచి, సరిహద్దు తగాదా దాకా చెప్పినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నారు.

ఆయన మనుషుల్లో ఒకతను అందుకున్నాడు

"అసలు విషయాని కొచ్చేద్దాం మంత్రిపదవి కోసం వచ్చి రూపాయల కట్ట దాచడమెందుకని వెనకటికో సామెతుంది...." అతను మాట్లాడ్డం పూర్తి కాకుండానే అందరూ ఘొల్లున నవ్వారు.

అతిథి గ్లాసు టీపాయ్ మీద పెట్టి గొంతు సవరించుకున్నాడు.

"నేనవతల పార్టీ మనిషికి సపోర్టిస్తానని మాటిచ్చాను. అది వాస్తవం. ఆయనేదో గొప్ప నాయకుడనీ కాదు. దేశాన్ని ఉద్ధరిస్తాడనీ కాదు. ఇందులో నా స్వార్థం నాకుంది.... మొన్న ఎం. ఎల్. ఏ కి నిలబడ్డప్పుడు పెద్ద పోటీ ఎదుర్కోవల్సి వచ్చింది, చాలా ఖర్చయ్యింది. నా దురద కొద్దీ దిగాను. అదిప్పుడు అనవసరం. పిల్ల పెళ్ళి కెదిగింది. పెద్ద కుర్రాడు మెడిసన్ మూడో సంవత్సరంలో ఉన్నాడు. ఏభై వేలు డొనేషన్‌కి అయ్యింది. ఇంకో కుర్రాడు చదువు, చట్టు బందలు లేక రికామీ తిరుగుతున్నాడు. వాడికేదో ఏదైనా బిజినెస్ పెట్టించాలి....ఇవన్నీ ఆ పార్టీ నాయకుడికి చెప్పాను. అన్నీ విన్నాడు. మర్నాడే తన మనిషి చేత ఓ 'అంకె' పంపాడు. ఆ అంకె నాకు నచ్చలేదు. ఆ విషయం చెప్పాను. మరికాస్త పెంచాడు. 'ఇదేవన్నా కుర్ర గాయల బేరవా!' అని ఫోన్‌లో అడిగాను. మళ్ళీ ఇవాళ రాత్రి మనిషిని పంపుతానన్నాడు - అదీ విషయం ."

"మీరెంత ఆశిస్తున్నారు?" ఇంటాయన అతిథి నడిగాడు.

అతిథి చెప్పాడు.

"అంత పెట్టలేను." అన్నాడు ఇంటాయన.

"పెట్టలేక పోతే ఏం జేస్తాం మందే ప్రాప్తం అనుకుంటాం" అన్నాడు అతిథి లేని నవ్వు తెచ్చి పెట్టుకుని.

ఇంటాయన తన సహచరుల్ని పక్కకు తీసుకెళ్ళి కాస్సేపు వాళ్ళతో కూడ బలికాడు. అందులో ఒకతను అన్నాడు.

"వెనకాడతారేంటి? వీడు నమ్మకమైన వాడే.... మాటంటే నిలబడతాడు పచ్చజెండా ఊపెయ్యండి." అన్నాడు.

ఇంటాయనకి పట్టుదల, ధైర్యం పెరిగాయి.

"సరే-మీరూ ఏవో ఇబ్బందులున్నాయంటున్నారు. రేపు ఉదయమే మీకు క్యాష్ అందుతుంది. కాస్తనమ్మకంగా"

"భలేవారే-నమ్మకం. మాట మీద నిలబడ్డ మా వంశాచారం. మీరు సి. ఎమ్. అవడం గ్యారంటీ" అన్నాడు.

హాల్లో వారంతా ఫక్కున నవ్వారు.

నాల్గు రోజుల తర్వాత ఆ పాలరాతి ఇంటాయన ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసాడు.

రెండో అమ్మకం :-

పెద్ద నగరం. అందమైన నగరం. నగరానికి చేర్చి పెద్ద సముద్రం. నదులన్నింటిని తనలో కలిపేసుకుని మింగేసే సముద్రం. ఆ నగరానికి ఆ సముద్రం వడ్డాణంలా అమరిందని ఓ పాత కవి గారు తన కొత్త కవిత్వంలో వర్ణించారు. బీచ్ అందంగా, హాయిగా ఉంది. వేసవికాలం మూలంగా సాయంత్రమయ్యేసరికి జనమంతా హాయి కోసం, చల్లదనంకోసం, కాలక్షేపం కోసం' నేత్రానందం కోసం ఒంటరి ఒంటరిగా, జంటలు జంటలుగా గుంపులు గుంపులుగా బీచ్‌కి చేరుకుంటున్నారు.

బీచ్‌లో కూర్చున్న కొందరు చీకటి పడి పోతోందని ఇంటికెళ్ళి పోవాలనీ కొందర పడుతున్నారు. మరి కొందరు ఇంకా చీకటి పడటం లేదని విసుక్కుంటూ పక్కనున్న జంటలనేసి సీరియస్‌గా చూస్తున్నారు. అప్పుడే కాఫీలు ప్రవహించే సమయమది. ఐస్‌క్రీంలు, సెనగలు, బఠాణీలు విపరీతంగా అమ్ముడు పోతున్నాయి. కమర్షియలైజేషన్, కమర్షియల్ సివిలిజేషన్ అక్కడ పోటీపడుతున్నాయి. అంత మంది అభిమానుల్ని చూసిన సముద్రం ఆనందంతో ఉప్పొంగి, పొంగిపోతోంది. సింధూరం రంగు సూర్యుడు పదవి కోల్పోతున్న వాడిలా నీరసంగా ఉన్నా, మచ్చలేని నాయకుడిలా గర్వంగా ఉన్నాడు. మచ్చ నింపుకున్న చంద్రుడు లోకానికి మొహం చూపెట్టడానికి సిగ్గు పడుతున్నాడు.

వాళ్లు ముగ్గురు బీచ్‌లో, ఇసుకలో ఒడుపుగా నడుస్తున్నారు. మధ్యలో ఉన్నతను ఖరీదైన గళ్ళపాంటు తెల్ల షర్టు వేసుకున్నాడు. టై కట్టుకున్నాడు. బాగా చదువు కున్నందువల్ల కలిగిన భేషజం మొహంలో తొణికిస లాడుతున్నాయి. రెండో అతను పంచె కట్టుకుని పొడుగు చొక్కా తొడుగు కొన్నాడు. అతను చూడ్డానికి గేదెల వ్యాపారిలా ఉన్నా అతని మొహంలో లౌక్యం, నడకలో తెచ్చిపెట్టుకున్న ఠీవి చూస్తే అతను గేదెల్నేకాదు ఏనుగుల్ని కూడా అమ్మించి కొనిపించ గల నేర్పరిలా ఉన్నాడు,

మూకో... సు కుర్రాడు. లోకంతో అంతా మంచి మాత్రమే ఉందని నమ్మి ఎయిసతసద. ఆశలు, ఆశయాలు సముద్ర కెరటాల్లా ఎగరుతున్నా కువ్వలు తోగుపట్ట చీకటిలాంటి భవిష్యత్తుని చూసి భయపడే వాడిలా ఉన్నాడు. అతను కొంచెం ఆత్రంగా ఉన్నాడు. మోహంలో ఆశ మిణుకు మిణుకు మంటోంది. సహజమైన వినయమూ, పెద్దల యెడ గౌరవం, భక్తి, దేశంమీద అభిమానం కలవాడిలా ఉన్నాడు. బాగుపడ్డమో, చెడిపోవడమో నిర్ణయమయ్యే వయసులో బాగుపడ్డానికే నిశ్చయించుకున్నవాడిలా హుందాగా కూడా ఉన్నాడు

ముగ్గురు కల్సి చాలా దూరం నడిచారు. మౌనంగానే నడిచారు. కొంత సేపు పిచ్చాపాటీ మాటాడుకున్నారు. అలా కొంతదూరం నడిచాక నడిచాక....పైన కట్టుకున్నతను ఆగాడు. మిగతా ఇద్దరు కూడా ఆగి, కాస్త దూరం జరిగి ఏం చెప్ప బోతున్నాడో వినడాని కన్నట్టుగా నుంచున్నారు.

"ఇంతకీ ఏవంటారు?" అన్నాడు పై పంచెకేసి తిరిగి,

"అయ్యా తమరికి తెలియనిదేముంది? విషయమంతా తమకి చెప్పాను కుర్రాడు మంచిమార్కులతోనే పాసయ్యాడు. ఉద్యోగం రాక పోతుందా అని ఆడిబాబు పెళ్ళికూడా చేసేసాడు. ఒకళ్లు ఇద్దరయ్యారు. ఇద్దరు ముగ్గురయ్యారు. అంచేత మీరా ఉద్యోగం ఇప్పించేస్తే మీ ఫోటో, ఏదీ ... మీ ఫోటో పెట్టుకుని రోజూ ఇంత అన్నం తింటాడు."

"అంటే.." పైని పంచె మధ్యలో ఆపేశాడు.

"ఉత్తి ఫోటో ఎట్టుకుంటామేం కాదు-మీ రుణం ఉంచుకోం మరి మీరే దయతలచాలి...." పంచె ఆపాడు.

"మీరు చెప్పేది బాగానే ఉంది కాని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి గోడవొకటున్నది కదా మధ్యలో?"

పంచె వెంటనే అందుకున్నాడు.

"అది మేం జూసుకుంటాం, ఎంప్లాయ్‌మెంట్ సంగతి మాకువొదిలేయండి మిగతా పని మీరు చేసి పెట్టండి." అన్నాడు,

"చెయ్యొచ్చుకాని ... మా బాపురిది ఇంకెవళ్ళో తీసుకొచ్చాడు. అతను వేటాడేస్తున్నాడు అతనితో ఓ ఎంటం కాదు- మీరు ఊ అనండి తెల్లారేసరికి మీ ఇంట్లో టి. వీ. పెట్టేస్తానన్నాడు. అతన్ని ఆపేసరికి తాతలు దిగి వచ్చారు." అని పై సముద్రం కేసి తిరిగి నిలబడ్డాడు,

లోకం తెలియని కుర్రాడికి లోకం తెలుస్తున్నట్టుగా ఉంచె, పంచె ఆ కుర్రా

దీని పక్కకి తీసికెళ్ళి ఏదో మాట్లాడాడు

"బాబూ! మేం కూడా అంతా మరీ పనికి మాలినోళ్ళం కాదు లెండి. మా పని కావాలి- అదే ముఖ్యం, రేపు సాయంత్రం మీ ఇంటికాడ దర్శనం చేసుకుంటాం, అసలు పొద్దున్నే వచ్చేద్దుము కాని బ్యాంకులు తెరవరు-" అని చెప్పి పంచె కుర్రాణ్ణి తీసుకుని వెళ్ళిపోయాడు.

పై మనసు సముద్రంలా పొంగిపోతోంది.

మరునాడు సాయంత్రం ఆరు గంటలకి పై [illegible]గా కట్టుకున్న ఇంటిలో కొత్త ఫ్రిజ్ అందంగా తళ తళా మెరిసిపోయింది.

వారం తర్వాత లోకం తెలియని కుర్రాడు ఓ పెద్ద గవర్నమెంటు కంపెనీలో ఉద్యోగిగా చేరి- జీవితంలో ముందుకిపోవాలని గట్టిగా నిర్ణయించుకున్నాడు, అతనికి లోకం ఇంకా చీకటిలా కనిపిస్తున్నా దబ్బనే ఫ్లడ్ లైటుకి చెదిరిపోయే చీకటిలా మాత్రం కనిపిస్తున్నది.

మూడో దృశ్యం:-

అదో పెద్ద రైల్వేస్టేషన్, రాష్ట్రానికల్లా పెద్ద రైల్వే జంక్షన్. అటుపోయే పెద్ద రైళ్ళన్నీ అక్కడే చాలాసేపు ఆగుతాయి, అక్కడ రైళు నడిపే ఉద్యోగులు షిఫ్ట్ మారతారు.

రాత్రి బాగా పొద్దుపోయింది, ప్రపంచమంతా గాఢ సుషుప్తిలో ఉంది, కాని ఆ రైల్వేస్టేషన్ మాత్రం మెలకువగానే కాక, సందడిగా కూడా ఉంది. ముఖ్యమైన ప్రదేశాలకు వెళ్ళే రైళ్లు ఆగే సమయమది. నిద్రపోతున్న ప్రయాణీకులు చాలా మంది కాఫీ కుర్రాళ్ళ కేకలకు లేచారు, కొందరు కాఫీలు తాగుతున్నారు. కొందరు ఫ్లాట్‌ఫాం మీద నిలబడి సిగరెట్టు తాగుతున్నారు. మరికొందరు అటు ఇటు పచార్లు చేస్తున్నారు.

పళ్ళు అమ్మేవాళ్లు, సిగరెట్లు బిస్కట్లు అమ్మే వాళ్లు, సామానులు మోసే కూలీలు, గుండెలవిసేలా ట్రాలీలు చేసే చప్పుడు, హడావిడిగా సందడిగా గోలగోలగా ఉంది స్టేషను. అనౌన్సర్ వస్తున్న నిద్రనాపుకుని అనేక భాషల్లో రైళ్ళ రాకపోకలను గురించిన ప్రకటనలు చేస్తున్నాడు. ప్రకటనలు చేయడానికి గొంతులు మార్చి వినసొంపుగా వున్న గొంతుని వికృతంగా వినిపిస్తున్నాడు.

ఓ ముఖ్యమైన రైలు వచ్చి ఆగింది. సందడి ఎక్కువయింది ఆ రైల్లో రిజర్వేషన్ లేకుండా ప్రయాణం చేయటం కష్టం. ఓ సెకండ్ క్లాస్ స్లీపర్ నుంచి కండక్టర్ దిగాడు. కొద్ది క్షణాల తర్వాత మరో కండక్టర్ వచ్చి అతన్ని కలిశాడు వాళ్లు డ్యూటీ మారుతున్నారు.... దిగు

తున్న కండక్టర్ డ్యూటీ ఎక్కుతున్న కండక్టర్ కి ఓ కాయితం ఇచ్చాడు. అది చూసిన కొత్త కండక్టర్ కి ఆనందం వెలిగింది.

మరుక్షణం అతని చుట్టూ జనం గుమిగూడారు. వాళ్ళంతా బెర్తులకోసం ప్రయత్నిస్తున్న వాళ్ళు.

"ఇంకా చార్టు చూడలేదండి. చూస్తే గాని చెప్పలేను." కండక్టర్ అందరిని ఉద్దేశించి అన్నాడు.

అయినా ఎవరూ అతన్ని వదలి వెళ్ళలేదు.

కండక్టర్ దగ్గర్లో ఉన్న టీ స్టాల్ కి వెళ్ళాడు. అతను సిగరెట్లు కొనుక్కుని వెళ్ళాడు. జనం కూడా వెళ్ళారు. అతను ప్లాట్ ఫాం మీద అటు ఇటు తిరుగుతున్నాడు. జనం కూడా తిరుగుతున్నారు. తల్లి హంస వెడుతుంటే పిల్ల పదులు కూడా వెళుతున్నట్టుగా ఉంది. మధ్యలో వాళ్ళు బెర్తు గురించి అడుగుతూనే ఉన్నారు. "బెర్తు లెక్కడున్నాయండి బాబూ!" అని అతను అంటూనే ఉన్నాడు.

ఓ యువకుడు కండక్టరు దగ్గరికి వెళ్ళి "ఇరవయి రూపాయలు ఇస్తాను బెర్తు ఇవ్వండి," అని చెప్పాడు కండక్టర్ ఏమీ మాట్లాడలేదు. మరో ఐదు నిమిషాల్లో బండి బయలుదేరుతుంది.

నలుగురు ప్రయాణీకులు ఒడుపుగా తలో ఏభై నోటు కండక్టర్ చేతిలో పెట్టారు ఇచ్చినట్టు వాళ్ళకీ. కండక్టర్ కీ అప్పుడున్నవాళ్ళకి తెలియకుండా [illegible] కరికి తెలియకుండా ఇవ్వడంలో వాళ్ళు అనుభవజ్ఞులు, తీసుకోవడంలో అతను అనుభవజ్ఞుడో కాదో అనుమానం వచ్చేంత రహస్యంగా జరిగిపోయింది.

"వెళ్ళి కంపార్ట్ మెంటులో కూర్చోండి." అన్నాడు కండక్టర్.... వాళ్ళు నల్గురూ వెళ్ళి కూర్చున్నారు.

మిగతా జనం కండక్టర్ కూడా తిరుగుతున్నారు

"బెర్తులేవంటే వినిపించుకోరేం?" కండక్టర్ విసుక్కున్నాడు.

జనం దూరంగా వెళ్ళిపోయారు

అనౌన్సర్ బండి బయల్దేరుతున్నట్టుగా ప్రకటించాడు.

బండి కూతవేసింది.

"బోణీ రెండొందలు. ఈ ట్రిప్ బాగానే ఉండేట్టుగా ఉంది." అనుకున్నాడు కండక్టర్.

బండి బైల్దేరింది.

నాలుగో అమ్మకం :-

అర్ధరాత్రి కావడానికి మరో గంట సేపుంది. పాపంలాంటి చీకటి ప్రపంచాన్నే చుట్టుముట్టింది. చీకటి తప్పులు చెయ్యడానికి కావల్సినంత చీకటి, మంచి పౌరులుగా బతకాలనుకునేవాళ్ళు

పుణ్యాత్ములు కావాలనుకునేవాళ్లు భయపడి ఇళ్లల్లో దాక్కునే సమయమది, ప్రపంచాన్ని నిద్రలేకుండా ముంచెయ్యగలవాళ్లు. దేశాన్ని అమ్మెయ్యగలిగినవాళ్లు హడావుడిగా సంచరించే సమయమది.

సరిగ్గా ఆ సమయంలో ఆమె బస్ షెల్టర్‌లో నుంచునుంది. చలిగాలికి కొంగు తలచుట్టూ కప్పుకొంది, ఎర్ర బార్డరున్న తెల్లచీర కట్టుకుంది, తల్లో పూలు తురుముకుంది దూరానికి ఆకర్షణీయంగా, యౌవ్వన ంలా కనిపించినా దగ్గర్నుంచి చూస్తే తొందరగా యౌవ్వనం పోగొట్టుకున్నదానిలా, బతుకు భారంలా పడిపోయిన మనిషిలా అనిపిస్తుంది, ఆమెకు యెలాగో అలా బతికెయ్యాలన్న ఆశ, ఆకలి తీర్చుకోవాలన్న ఆరాటం తప్ప, ప్రపంచంమీద ద్వేషం; పగలాంటివి ఏవీ లేవు అవి పెంచుకునేంత చదువు కాని, తెలివితేటలు కాని ఆమెకు లేవు. రేపు ఏం జరుగుతుందని కాక- ఈ భయంకరమైన రాత్రి ఎలా గడుస్తుందన్న ఆలోచన ఆమె మెదడులో నిండుకుంది. గతం తాలుకు భయంకరమైన నిప్పురవ్వలాంటి ఆలోచనలు ఆమె దరిజేరనివ్వడము లేదు. ఆమెకు దేవుడంటే భక్తి తన వోనర్ అంటే భయం, పోలీసులంటే భయము భక్తి ఉన్నాయి. 25

ఆమె గంటకుపైగా అక్కడే నిలబడి ఉంది ఇద్దరు మగాళ్లు బస్‌కోసమన్నట్టుగా ఆ షెల్టర్ దగ్గర నిలబడ్డారు. వాళ్లు వెనక్కి తిరిగి ఆమెను దొంగ చూపులు చూశాగాని తప్ప ఏమీ మాట్లాడలేదు. దగ్గరగా కూడా రాలేదు. వాళ్లు తనకోసము వచ్చినవారు కాదని, ఊరికే తనని చూడ్డానికి అక్కడ నిలబడ్డారని ఆమె త్వరగానే గ్రహించింది మరి కాసేపట్లో వాళ్లు నడుచుకుంటూ వెళ్లిపోయారు,

మరి కొంతసేపు పోయాక ఓ ఆటో వచ్చి అక్కడే ఆగింది అందులో ముగ్గురు మగాళ్లున్నారు. ఒకతను కిందకి దిగి దూరంనుంచే ఆమెను పరకాయించి చూశాడు ఆమెకు దగ్గరగా వచ్చి నిలబడ్డాడు ఆమె అతని కేసి చూసింది.

"ఇప్పుడు ఏమీ తాలూకు మనిషివా?" తనడిగాడు.

"అవును," అందామె.

"నీ పేరు"-

ఆమె చెప్పింది

"రూంకి తీసుకెడతాం వస్తావా?"

"అందుకే ఇక్కడ నిలుచున్నది."

"ఎంతిమ్మంటావ్?"

"ఎందరున్నారు?"

"ముగ్గురం,"

"పై అర రూపాయలివ్వండి."

"ఏంటి బంగారందర చెప్తున్నావ్?

ఆమె నవ్వి "బంగారం కావాలన్నా, ఇంత అర్ధరాత్రి ఎక్కడ దొరుకుతుంది" అంది.

"సర్లె మరో రేటు చెప్పు"

"ముగ్గురున్నారు, పైగా వస్తాదుల్లా ఉన్నారు. చలికాలం కాబట్టి మందులో ఉండి ఉంటారు. మనిషికిరవై ఎక్కువ కాదు."

అతను ఆటో దగ్గరికెళ్ళి మిగతా ఇద్దరితో సంప్రదించాడు. మళ్ళీ ఆమె దగ్గరికి వచ్చాడు

కాస్సేపు తర్జన భర్జనలు, బేరసారాలు సాగాయి.

వృత్తి నేర్పిన నిర్భయత్వం ఆమె మాటల్లో తెలుస్తోంది.

అతను కొన్ని నోట్లు ఆమె చేతిలో పెట్టాడు. ఆమె వాటిని లెక్కపెట్టి జాకెట్‌లో పెట్టుకుంది.

ఆటో దగ్గరికెళ్లి "నేనెక్కడ కూర్చోను." అంది.

"మా వాళ్ళో" అన్నాడతను,

ఆమె నవ్వుతూ ఆటో ఎక్కింది.

ఆటో చీకటిని చీల్చుకుంటూ పెద్ద చప్పుడు చేసుకుంటూ, బైల్దేరింది.

o o o o

ప్రపంచంలో రోజూ ఇలాంటి అమ్మకాలు చాలా పెరుగుతున్నాయి, ప్రతి మనిషి ఏదో ఒకటి అమ్ముకుని బతకడానికి ప్రయత్నిస్తున్నాడు, పైన చెప్పిన నాలుగు అమ్మకాలలోను చివరిది మరీ నీచమైందిగా భావించబడుతున్నది.

కాని ఆ అమ్మకం పదవి కోసం కాదు సంపద పెంచుకోడానికి కాదు, ఆస్తిని అంతస్తుని పెంచుకోడానికి కాదు

బతకడం కోసం ... కేవలం బతకడం కోసం....

పొట్టనింపుకోడం ప్రాథమిక అవసరం.... బతకాలనుకోడం ప్రాథమిక హక్కు. కేవలం ఆ అవసరం కోసం ఆమె పడే యాతన, శ్రమ, పీడన.... డార్విన్ సిద్ధాంతం లోని మొదటి పాఠం....

'బతకడం కోసం వేదన'....

నాకు ఆ మనిషంటే జాలి, దయ, సానుభూతి.........

బతుకు కోసం వేదనపడే మనుష్యులకి ప్రతినిధి. ....

ఆమె మీద నాకు కొండంత గౌరవం........ ★